ఇంటింటికీ తెలుగుదేశం

విశాలాంధ్ర - చాగల్లు : మండలంలోని చాగల్లు గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో అరు పధకాల గురించి వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ,బీజేపీ,జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కాంగ్రెస్‌తో రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర - కొవ్వూరు : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తొమిది గ్యారెంటీలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరిగేలా అరుణ కుమారి అన్నారు. కొవ్వూరు పట్టణం విజయ విహార్ నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదలకు మంచి జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంధం బాబ్జి గడ్డం సాయిబాబా, అంతే నాగభూషణం బొమ్మకు జాన్ కొయ్యే వెంక ట్రావు బుజ్జి బాబు, కృష్ణంరాజు, వెంకటేశులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పవన్‌ను గెలిపించాలి

జనసేన నాయకుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : గోర్స గ్రామంలో జనసేన నాయకులు ఇంటింటి ప్రచారం సోమవారం చేపట్టారు. పిఠాపురం నియోజవర్గంలో పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న సందర్భంలో ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే కాకినాడ ఎంపీగా తంగిల ఉదయ్ శ్రీనివాస్ గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే పవన్ గెలుపొందాలని వారు తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టడం తథ్యమని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రం ఇప్పటికే వెనకబడిందని, పిఠాపురంలో జనసేన జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గంధం అన్నవరం, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, మత్స అప్పాజీ, మురారిశెట్టి సునీల్, నాగేంద్ర, రొంగల వీరబాబు, సాన నాగు, చిన్న బాబు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం అందజేత

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలోని పెద్దిపాలెం అగ్ని ప్రమాద బాధితులకు కాకినాడ జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గొంప శివకుమార్ యాదవ్ పది వేల రూపాయల నగదు, రైస్, నిత్యవసర సరుకులు శివ కుమార్ యాదవ్ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఇటీవల పెద్దిపాలెం గ్రామంలో పక్కుర్తి అచ్చిరాజు తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన అచ్చిరాజు కుటుంబని పరామర్శించి నగదు, రైస్, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి రాయవరం మాజీ సర్పంచ్ దేవర శ్రీను, కోన గంగాధర్, దేవ లక్ష్మణ, లొండ వెంకటేష్, కొల్లు గంగ బాబు, ఈగల తాతబాబు, మన్యాల రాంబాబు, బంధం చిన్నారావు, గొంప కృష్ణ, దేవర రాంబాబు, సర్వశుద్ధి అప్పలరాజు తదితరులు అగ్ని ప్రమాద బాధితులు పరామర్శించారు.

గంగవరంలో వలంటీర్ల రాజీనామా

విశాలాంధ్ర - రౌతులపూడి : రౌతులపూడి మండలం గంగవరం గ్రామ సచివాలయానికి సంబంధించిన గ్రామ వాలంటీర్స్ తమ విధులకు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. స్థానిక సచివాలయంలోని పంచాయితీ కార్యదర్శికి రాజీనామా పత్రాలను సోమవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బుచ్చిబాబు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో బాగంగా ఎన్డీఏ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిరాజు) ప్రచారంలో దుసుకుపోతున్నారు నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ఎండను సైతం లెక్క చెయ్యకుండా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఏ గ్రామం వెళ్లిన బుచ్చిబాబుకు ప్రజలు మంగళ హారతలతో ఘన స్వాగతం పలుకుతున్నారు. అయన అదరణతో ప్రధాన పార్టీల నుండి చేరికలు భారీగా జరుగుతున్నాయి. ఈసందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గాన్ని 2014-19 మధ్య కాలంలో ఎమ్మెల్యేగా అభివృద్ధిలో అగ్రపథంలో నిలిపానని, మరల ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీఏకూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాబోయేది కూటమి ప్రభుత్వమే : నాగబాబు

విశాలాంధ్ర - పిఠాపురం : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను పిఠాపురం అసెంబ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం వల్ల పిఠాపురం నియోజకవర్గానికే కాకుండా, రాష్ట్రానికే ఎంతో చారిత్రక అవసరమని జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. పిఠాపురం మండలంలోని కుమారపురం గ్రామంలోని హెూటల్ గోకుల్ గ్రాండులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి రాబోయేది జనసేన-టిడిపి, బిజెపి కూటమి ప్రభుత్వమేనని నాగబాబు అన్నారు. పిఠాపురం అసెంబ్లీ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ శ్రీనివాసులను ప్రజలు అత్యధిక మెజా రిటీతో గెలిపించుకోవాలని కోరారు. అనంతరం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు మాట్లాడుతూ ప్రస్తుతం జగన్ పరిపాలన విధ్వంసకరంగా ఉం దని ప్రజలను కాపాడుకోవాలని బాధ్యతతో పవన్ త్యాగానికి సైతం వెనకాడ లేదని అన్నారు. పిఠాపురం ఎంతో ఆధ్యాత్మిక కేంద్రం అని అందుకే పవన్ ఇక్కడి నుంచి పోటీ చేయడానికి నిర్ణయించుకున్నారని తెలియజేయగలరు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, తెలంగాణ పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, నాయకులు కదారి తమ్మయ్య నాయుడు, వెన్నా జగదీశ్, పిల్లా శివశంకర్, వెన్నపు చక్రధర్, మొగలిరేకులు సీరియల్ హీరో ఆర్కే నాయుడు వేములపాటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో మీడియాది కీలక పాత్ర

- ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు ప్రాధాన్యత
- ప్రజలకు సమగ్ర సమాచారం అందించేలా కేంద్రం ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ/అమలాపురం : ప్రజాస్వామ్యంలో మీడియాకు కీలకమైన పాత్ర ఉందని సమగ్ర సమాచారం అందించేలా మీడియా సెంటర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో సాధారణ ఎన్నికలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్ మీడియా కోఆర్డినేషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రసార మాధ్యమాలకు అందజేసి ప్రజలకు చేరేలా మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల సమగ్ర సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు అందించాల్సిన అవసరం ఉంద న్నారు. మీడియా ద్వారా ఎన్నికలసమగ్ర సమాచా రాన్ని మీడియా ప్రతినిధులకు సకాలంలో అందజే సేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. కోనసీమ జిల్లాలోని ఏడు అసెంబ్లీ, ఒక పార్ల మెంటు నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికలు నిష్పక్ష పాత, స్వేచ్ఛా యుత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలో నియోజక వర్గాల మ్యాపులను, ఓటర్ల వివరాలు, పోలింగ్ స్టేషన్లవివరాలు, ఎన్నికల అధికారుల వివరాలను ప్రత్యేక బోర్డుల ప్రదర్శనలు ఆయన తిలకించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం ద్వారా రూపొందించిన నివేదికల సమాచారాన్ని మీడియా సెంటర్లో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయాల మార్గదర్శకాల మేరకు అధికా రులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి మీడియా సెంటర్ ద్వారా నాణ్యమైన సేవలు అందించి ఎన్నికలను విజయవంతం చేయడంలో నిబద్ధతతో భాగస్వా ములు కావాలని సూచించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా మీడియా సహకారంతో విజయవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. మే 13న పోలింగ్ జరగనుందని, పోలింగ్‌కి ముందు, పోలింగ్‌రోజున, పోలింగ్ తర్వాత ఎన్నికల సమాచారాన్ని, స్వీప్ కార్యక్రమాల సమాచారాన్ని మీడియా సెంటర్ ద్వారా ఎప్పటి కప్పుడు అందిస్తామన్నారు. ఈసీఐ రూపొందిం చిన హ్యాండ్ బుక్స్ ప్రతులు అందుబాటులో ఉంచామని చెప్పారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ క్రియాశీలంగా పనిచేస్తున్నాయన్నారు. అవాస్తవాలకు ప్రాధాన్యమివ్వకుండా కచ్చితమైన సమాచారాన్ని ప్రచురించడం లేదా ప్రసారం చేయడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు ఎన్నికల ప్రకటనలకు సంబంధించి మీడియా సర్టిఫికే షన్‌ను ఎంసిఎంసి కేంద్రంలో తప్పనిసరిగా పొందాలని స్పష్టం చేశారు. ఈనెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటలకు నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల పేర్లు మీడియా బుల్లెన్ జారీ చేస్తామన్నారు. రాజకీయ పార్టీలు పోటీలో ఉన్న అభ్యర్థులు మీడియా సర్టిఫికెట్ కావాలనుకుంటున్నారో ప్రచురణ చేసే సమయానికి మూడు రోజులు ముందుగా ఎంసిఎంసి కేంద్రంలో ప్రకటనలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంసిఎంసి కేంద్రం నిర్దేశిత వ్యవధిలో అనుమతులను జారీ చేస్తుం దన్నారు. ఈ కార్యక్ర మంలో వీఆర్వో ఎం వెంక టేశ్వర్లు, స్థానిక పార్లమెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి ఝాన్సీరాణి, ఎంసిఎంసి మెంబర్లు సిబిసి క్షేత్రస్థాయి అధికారి శ్రీరామమూర్తి, దూరదర్శన్ రిపోర్టర్ మూర్తి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్యాం బాబు, డిఐపిఆర్ లక్ష్మీనారాయణ, ఏవో వీరాంజనేయ ప్రసాద్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రిసైడింగ్ అధికారులదే ముఖ్య భూమిక

కలెక్టర్ మాధవీలత

విశాలాంధ్ర - గోపాలపురం : ఎన్నికలలో ఓటింగు ప్రక్రియ సజావుగా నిర్వర్తించడంలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలక భూమిక వహిస్తుందని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి కె. మాధవీలత పేర్కొన్నారు. సోమవారం స్థానిక డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులం బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో పివో, ఏపీవోల శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా మాధవీలత హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో మాస్టర్ ట్రైనర్‌ల ద్వారా ఎన్నికల విధులకు సంబంధించి ఎన్నికల కమిషన్ రూపొందించిన మార్గదర్శకలపై సమగ్ర సమాచారాన్ని అందజేశామని అన్నారు. సరళీకృత విధానంలో రూపొందించిన నిర్దేశిత ఫారాలను నింపి అందచేయాలన్నారు. పోలింగ్ ముందు రోజున, పోలింగు రోజున, పోలింగు తర్వాత చేయవలసిన బాధ్యతలపై మాస్టర్ ట్రైనర్‌లు సమగ్ర శిక్షణా ఇచ్చామని, ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని కోరారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు వద్ద అందచేసే మెటీరియల్ చెక్ లిస్టు ప్రకారం సరి చూసుకోవాలని తెలియచేశారు. ఓటింగు పూర్తి అనంతరం రిసీప్షన్ కేంద్రాలకు అందచేసే వరకు జాగ్రత్తగా వహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలాపురం నియోజక వర్గ రిట ర్నింగ్ అధికారి శివజ్యోతి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సువర్ణ, సహాయ రిటర్నింగ్ అధికారులు, వనజాక్షి, ఆచార్యులు, కృష్ణ, పివోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులు కొరపాటి కృష్ణవేణి, కరుటూరీ సౌమ్య ఉత్తమ ఫలితాలు సాధించి మరింత మందికి స్ఫూర్తినిచ్చారని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత వారిని అభినందించారు. సోమవారం గోపాలపురం డా బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల వసతి గృహానికి విచ్చేసిన సందర్భంగా జిల్లాలో ప్రథ మ, ద్వితీయ స్థానంలో నిలిచిన బాలికలను కలె క్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ భారత రత్న అబ్దుల్ కలామ్ సూచనలకు నిదర్శనంగా ఈ బాలికల ప్రతిభ నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. ఉమాదేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె శివ జ్యోతీ, ట్రైనీ కలెక్టర్ సువర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వర్తించాలి

శిక్షణ తరగతుల్లో రిటర్నింగ్ అధికారి చైత్ర వర్షిణి

విశాలాంధ్ర - రాజానగరం : మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులతో సహా ప్రతి ఒక్కరు తమ విధులను సక్రమంగా, నిర్వహించాలనీ రాజానగరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,ఆర్డీవో ఏ.చైత్ర వర్షిణి అన్నారు. మండలంలోని బీవిసి ఇంజనీరింగ్ కళాశాలలో సార్వత్రిక ఎన్నికల విధులకై నియమించిన ప్రిసైడింగ్ (పీవో),సహాయ ప్రిసైడింగ్ (ఏపీవో)లకు ఎన్నికల పిపిటి, నమూనా బ్యాలెట్ బాక్సులు,పత్రాలపై సోమవారం శిక్షణ తరగతులు నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన చైత్రవర్షిణి మాట్లాడుతూ ఎన్నికల విధులో పీవో, ఏపీవో బాధ్యతలు ఎంతో కీలకమన్నారు. పోలింగ్ రోజున ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిపేందుకు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని,ఆమేరకు సంభందిత మాస్టర్ ట్రైనర్ల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియ పై ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని కోరారు. తొలుత పీవోలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు వద్ద అందచేసే మెటీరియల్ చెక్ లిస్టు ప్రకారం సరి చూసుకోవాలన్నారు.ఎన్నికల ఓటింగు పూర్తి అయిన తదుపరి రిసీప్షన్ కేంద్రాలకు అందచేసే వరకు అత్యంత జాగ్రత్తలు వహించాలన్నారు. ఓటరు ఓటు హక్కు వినియోగించడంపై శ్రద్ధ తీసుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.అనంతరం మాస్టర్ ట్రైనర్లు ఆధ్వర్యంలో డెమో బ్యాలెట్ బాక్సులు, ఈవీఎం, వీవీప్యాడ్ చూపిస్తూ వాటి నిర్వహణ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రదర్శన అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారులు, ఏఎల్ఎమ్టిలు,పీవోలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రశ్రీ అవార్డు"లకు ఆహ్వానం

మే1 నుంచి 7 వరకు అల్లూరి శతవర్ధంతోత్సవాలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతోత్సవాలు మే 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు తెలియజేశారు. ముగింపోత్సవం మే 7న సీతారామరాజు జీవించిన 27 సంవత్సరాల కాలంలో 13 సంవత్సరాలు రాజమహేంద్రవరంలో నివాసముండి ఇక్కడే 6వ తంగతి వరకు చదువుకున్న రాజమహేంద్రవరంలో భారీ ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా అల్లూరి పేరున గత 50 సంవత్సరాలకు పైబడి వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులకు ఇస్తున్న "ఆంధ్రశ్రీ అవార్డు"ల ప్రదానం జరుగుతుందని, అవార్డుల కోసం ఈనెల 25వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని పడాల వీరభద్రరావు తెలిపారు. వివరాలకు : పడాల వీరభద్రరావు, వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం, స్వాతంత్ర్య సమరయోధులు పడాల రామారావు రోడ్డు, గోరక్షణపేట, రాజమహేంద్రవరం-533103. సెల్ : 9493281776లో సంప్రదించాలని కోరారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని ఎర్రవరం జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. ఈ మేరకు స్థానికులు మృతురాలి బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంకు చెందిన ఎలుబోలు లోవదుర్గ(28) ఇటీవల బంధువుల వివాహ శుభకార్యం నిమిత్తం అమ్మ ఊరైన ఏలేశ్వరం వచ్చింది. ఈ నేపథ్యంలో సోమవారం ఏలేశ్వరం నుండి వాడపల్లి దైవ దర్శనం నిమిత్తం ఆటోలో వెళుతుండగా ఎర్రవరం జాతీయ రహదారిపైకి వచ్చేసరికి వాంతులు రావడంతో ఆటో నుండి తల బయటికి పెట్టి వాంతులు చేసుకుంటుండగా అటుగా వెళుతున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తలకు తీవ్రమైన గాయమయ్యింది. ఆటోలో ప్రయాణిస్తున్న తదితర ప్రయాణికులు ఆమెని ప్రత్తిపాడు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో లోవదుర్గ మృతి చెందింది.

విధి నిర్వహణలో సమన్వయం పాటించాలి : జేసీ తేజ్ భరత్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : స్థానిక కవలగొయ్య ఫ్యూచర్ కిడ్స్ స్కూల్‌ల్లో అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్ లు(ఏ ఎమ్ ఎల్ టి) ల ఆధ్వర్యంలో పీవో, ఏపీఓలకి శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమండ్రి రూరల్ నియోజక వర్గ ఆర్వో, జేసీ తేజ్ భరత్ మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గ పరిధిలో ఏప్రిల్ 15వతేదీన 774 మంది ఎన్నికల సిబ్బందికి ఎన్నికల ప్రక్రియలో నిర్వర్తించాల్సిన బాధ్యతలపై అవగాహన కల్పించామని అన్నారు. పోలింగ్ ముందు రోజున, పోలింగు రోజున, పోలింగు తర్వాత విధులు నిర్వహించే క్రమంలో చక్కటి సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. ప్రిసైడింగ్ అధికారులు సమర్థవంతంగా సమన్వయం సాధించడం ద్వారా ఎన్నికల విధులకు ఆటంకం లేకుండా పూర్తి చేయడం సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో శిక్షణకు హాజరైన వారి నుంచి ఫారం-12లను స్వీకరించామన్నారు. ఆమేరకు గ్రామ రెవెన్యూ అధికారులకు సూచనలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సాయిబాబు, రూరల్ తహశీల్దార్ అప్పారావు, కడియం తహశీల్దార్ రమాదేవి, ప్లానింగ్ అధికారి కోటయ్య , డిప్యూటీ తహశీల్దార్లు, పీవోలు, ఏపీఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కొవ్వూరు వైసీపీలో ముసలం...!

కులాల కుంపటిగా మారిన వైనం

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ముసలం నెలకుందా అన్న సందేహం వ్యక్తం అవుతుంది. మరోవైపు పార్టీలో కులాల కుంపటి రాజు కుంటుందా అన్న అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి. దీనికి ఉదాహరణగా ఆదివారం సాయంత్రం జరిగిన పార్టీ ఆత్మీయ సమావేశం నిలుస్తోంది. సమావేశం ప్రారంభంలో కొవ్వూరు మండల పార్టీ అధ్యక్షులు సుంకర సత్యనారాయణ వేదిక పైకి ఒక్కొక్కరిని ఆహ్వానిస్తున్న సమయంలో ఘర్షణ ప్రారంభమైంది. వేదిక మీదకు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారిని పిలుస్తున్నారని తమ సామాజిక వర్గాన్నికి చెందిన వారిని ఎందుకు పిలవటం లేదంటూ ఆ సామాజిక వర్గానికి చెందిన ఒక ప్రజాప్రతినిధి ప్రశ్నించడంతో మొదలైన ఘర్షణ వాతావరణం చిలికి చిలికి గాలి వానగా మారింది. ఈ సందర్భంలో రెండు సామాజిక వర్గాలకు చెందినవారు ఒకరిని ఒకరు తోసుకుంటూ బాహబాహికి దిగడం వరకు పరిస్థితి దిగజారింది. ఈ వ్యవహారం అంతా నియోజకవర్గ పరిశీలకుని ఎదురుగానే జరగడంతో పార్టీ కార్యకర్తలు అయోమయానికి గురయ్యారు. ఇప్పటివరకు నియోజకవర్గ వైకాపాలో ఉన్న అంతర్గత కుమ్ములాట ఇప్పుడు పైకి వచ్చిందని కార్యకర్తలు భావిస్తున్నారు. ఇరు వర్గాలలో ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఈ సంఘటనను జిల్లా పార్టీ అధ్యక్షులు దృష్టికి అదేవిధంగా ప్రాంతీయ కోఆర్డినేటర్ మిధున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ప్రకటించడం వరకు వచ్చింది. ఒకవైపు ఎన్నికలు దగ్గర పడటం, మరో వైపు వైకాపా అభ్యర్థి కొవ్వూరుకు కొత్త అవటంతో ఈ సామాజిక వర్గ పోరు వైకాపా విజయంపై పడే ప్రభావం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో కలిసికట్టుగా ఉండి పార్టీ విజయానికి కృషి చేయాలి కానీ బహిరంగంగా కొట్లాటకు దిగటం ఏమిటని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ఈ విషయమై జిల్లా అధిష్టానం, రాష్ట్ర అధిష్టానం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి మరి.

ఎట్టిగట్టు గ్రామాల్లో జోరుగా వైసీపీ ప్రచారం

విశాలాంధ్ర - సీతానగరం: ఎట్టిగట్టు గ్రామాల్లో జోరుగా వైసీపీ ప్రచారం జరుగుతుంది. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జక్కంపూడి రాజా పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం జోరుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోత్స్న, డాక్టర్ బాబు, గంటా శ్రీనివాస్, సుజిరాజు, శ్రీ హరిబాబు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఎన్నికల విధులపై ఓపిఓలకు శిక్షణ

పర్యవేక్షించిన ఆర్ఓ వెంకటరావు

విశాలాంధ్ర - కాకినాడ : ఎన్నికల రోజు ఓపిఓలకు స్థానిక పిఆర్ ప్రభుత్వ కళాశాలలో(ఆదర్ పోలింగ్ ఆఫీ సర్స్) విధులపై సోమవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రెండు రోజులు జరిగే శిక్షణలో దాదాపు 2400 మంది ఓపిఓలకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రతిరోజు నాలుగు బ్యాచ్‌లుగా విభజించి ఈ శిక్షణ ఇస్తున్నారు. సుమారు 31 మంది మాస్టర్ ట్రైనర్లు వీరికి శిక్షణ ఇస్తున్నారు. ఎన్నికల పోలింగ్ సందర్భంగా చేపట్టాల్సిన విధులు, సాంకేతికపరమైన, చట్టపరమైన అంశాలు. ఈవీఎం, వివి ప్యాట్‌ల నిర్వహణ తదితర అంశాలపై ఈ శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే వెంకటరావు మాట్లాడుతూ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో ఇటువంటి శిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు. శిక్షణా కార్యక్రమాలను అవగాహన చేసుకుని ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో ఓపిఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ చెల్లన్న దొర, ఇతర ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో "సివిల్-3డి"

అంశం పై రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వహణ

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో 2024, ఏప్రియల్ 15 16 తేదీలలో కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం, టెక్నిక్స్, ఐఐటీ, వారణాసి వారి సంయుక్త ఆధ్వర్యంలో "సివిల్-3డి" అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హేమంత్ సింగ్, కార్పోరేట్ ట్రైనర్, టెక్నిక్స్, ఐఐటి, వారణాసి వారు విచ్చేసారని, కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ, ఇటువంటి సాంకేతిక కార్యక్రమాలను నిర్వహించడంలో తమ కళాశాల ఎప్పుడూ ముందుంటుందని, వాటి ద్వారా విద్యార్థులు అనేక సాంకేతిక నైపుణ్యాలను, నూతన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మేనేజ్మెంట్ ఎంవి హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, ప్రిన్సిపాల్ డా కె సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డా జి నరేష్, సివిల్ విభాగాధికారిణి డా కె సరోజా రాణి, వివిధ విభాగాధిపతులు, కార్యక్రమ కోఆర్డినేటర్లు వైఎస్‌టి సౌర్య, బి శ్రీదత్త సుబ్రహ్మణ్యం, మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈవీఎంల స్టాంగ్‌రూమ్

విశాలాంధ్ర - జగ్గంపేట : సార్వత్రిక ఎన్నికల జగ్గంపేట నియోజకవర్గ ఈవీఎంలను స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో సోమవారం భద్రపరిచారు. ఈవీఎంలు, మిషన్లు మూడు వాహనాలో జగ్గంపేటకు చేరుకోని వాటిని రాజ కీయ నాయకుల సమక్షంలో కళాశాలలో ప్రత్యేకంగా రూపొందించిన గదుల్లో భద్రపరిచారు. వాటిని ట్రైనీ ఎస్పీ మిశ్రా, జగ్గంపేట సీఐ లక్ష్మణరావు, ఎస్సై నాగర్జున రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ తరుపున రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ ఒమ్మి రఘురామ్, బీజేపీ తరఫున నియోజవర్గ ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ, కాంగ్రెస్ తరఫున నక్కా సత్యన్నారాయణ పాల్గొన్నారు. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ భాష, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యేకి అమ్మిరెడ్డికార్మికుల మద్దతు

విశాలాంధ్ర - అనపర్తి : అన్ని వర్గాలకు లబ్ధి చేకూరే విధంగా ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే అని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం లక్ష్మీ నరసాపురం అమ్మిరెడ్డి ఆయిల్స్ కార్మికులను ఎమ్మెల్యే సత్తి కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా కార్మికులు సూర్యనారాయణ రెడ్డికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అమ్మిరెడ్డి అధినేత సబ్బెళ్ళ అమ్మి రెడ్డి, సబ్బెళ్ళ నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

బంధనపూడిలో ముగ్గురు వలంటీర్ల రాజీనామా

విశాలాంధ్ర - కాజులూరు : కాజులూరు మండలంలోని బంధనపూడి గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం ముగ్గురు వలంటీర్లు రాజీనామా చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రత్నరాజు మీడియాకు తెలిపారు. తాము స్వచ్ఛందంగా వలంటీరీ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నామని, స్థానిక పంచాయతీ కార్యదర్శులకు రాజీనామా పత్రాలు ఇచ్చారని రత్నరాజు తెలిపారు.

రియల్లీ గుడ్‌న్యూస్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని బొబ్బరలంక గ్రామంలో రియల్లీ గుడ్ న్యూస్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సోమవారం పేద వారికీ, చీరలు, మజ్జిగ చలివేంద్రం, ఉచిత సేవలో భాగంగా బాడీ ఫ్రీజర్ అందరికి అందుబాటులో ఉంటుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగార్జున్ విజయ్, శోభన్, వెంకట్, ప్రశాంత్ పండు, శివ, శేఖర్, ఆనంద్, అఖిష్, శ్యాం, ప్రవీణ్, చిరంజీవి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర - జగ్గంపేట : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం అగ్నిమాపక సిబ్బంది జగ్గంపేట పట్టణంలో దుకాణదారులకు కర పత్రాలను పంపిణీ చేసి, అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు వివరించారు. అలాగే జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అగ్నిమాపక అధికారి లక్ష్మణరావు అధ్వర్యంలో వాటర్ టెండర్‌తో సిబ్బంది డేమో చేసి చూపించి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఆశీర్వదించండి .. కోనసీమ రాత మారుస్తా

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందడుగు వస్తున్న తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి, ఎంపీగా గెలిపించాలని పార్లమెంట్ అభ్యర్థి హరీష్ బాలయోగి కోరారు. ఈ మేరకు పి గన్నవరం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో ఆయన సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అత్యధిక మెజార్టీతో టీడీపీని గెలిపించాలని కోరారు.

దళితుల ఆత్మీయ సమావేశం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఏలూరు: ఈ నెల 17న స్థానిక ప్రభాకర్ ఛాంబర్ సమావేశ మందిరంలో నిర్వహించనున్న ఏలూరు పార్లమెంటు కు సంబంధించి దళితుల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని టిడిపి ఎస్.సి సెల్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఏలూరు ఎంపి అభ్యర్థి క్యాంపు కార్యాలయంలో టిడిపి జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు యాళ్ళ సుజీవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో దాసరి ఆంజనేయులు, జాలా బాలాజీ, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు జింజు మోజెష్ , ఏలూరు నగర ఎస్.సి సెల్ అధ్యక్షులు పెద్దాడ వెంకట రమణ పాల్గొని సన్నాహక సమావేశం ఏర్పాటు చర్చించారు. ఈ సమావేశానికి టిడిపి, జనసేన, బిజెపి దళిత సోదర, సోదరీ మణులు పాల్గొనాలని జిల్లా టిడిపి ఎస్.సి సెల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కంపా విఠల్ బాబు, పైడిమాల యుగంధర్, గంటా గోపి పాల్గొన్నారు.

ఇంటర్‌లో సాయి సౌజన్య కాలేజీ ఫస్ట్

విశాలాంధ్ర- పెంటపాడు : గవర్నమెంట్ పోస్ట్ బేసిక్ పాఠశాల, బాలికల కళాశాలలో 2023-24 ప్రథమ బ్యాచ్‌లో ఇంటర్మీడియట్ బైపీసీ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ప్రథమ శ్రేణి మార్కులతో (866/100) హాల్ టికెట్ నెంబర్ 2410210013 కాలేజీ ఫస్ట్ వచ్చిన విద్యార్థిని తుమ్మలపల్లి సాయి సౌజన్య ను కళాశాల ప్రిన్సిపల్ నారిపాటి రాజేష్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎస్.సుగుణ, కళాశాల సిబ్బంది అభినందించారు. విద్యార్థిని సాయి సౌజన్యను ప్రిన్సిపల్ రాజేష్ అభినందిస్తూ, విద్య అనేది ఏ ఒక్కరి సొత్తు కాదని, పట్టుదలతో చదివితే ఎంతో ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని, మేమంతా బాగా చదువుకున్నాం కాబట్టి ఉద్యోగాలలో స్థిరపడ్డామని, విద్యార్థులు కూడా మంచిగా చదువుకుని మాకంటే ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. విద్యార్థిని సాయి సౌజన్య మాట్లాడుతూ ఇంతమంది ఉపాధ్యాయులు తనను సత్కరించడం తన మనసుకు చెప్పలేనంత ఆనందాన్ని కలిగించిందని అన్నారు.

మేము సైతం సిద్ధం అంటున్న వలంటీర్లు

విశాలాంధ్ర - కైకలూరు : మండలంలోని భుజబలపట్నం, కానుకొల్లు గ్రామాలకు చెందిన వాలంటీర్లుగా విధులు నిర్వహిస్తూ తమ సర్వీస్ కు రాజీనామా చేసి ముఖ్య మంత్రి జగన్ వెంట నడవడానికి మేము సైతం సిద్ధం అంటూ కైకలూరులోని నూతన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉన్నా శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ ను మర్యాద పూర్వకంగా కలిశారు. తాము రాజీనామా చేసిన విషయం తెలియ పరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ సమక్షంలో వైఎస్సార్సీపీలోకి చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడప గడపకు అందించటమే కాకుండా కరోనా వంటి విపత్కర సమయంలో మీరు అందించిన సేవలు మరువ లేనిదని అన్నారు. ప్రతి కుటుంబానికి జగన్ అందిస్తున్న సంక్షేమాలను, అభివృద్ధిని తెలపాలని తెలుపుగా వలంటీర్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు సేవలు చెయ్యటంలో తమకు కూడా బాధ్యతలు అప్పగించి గౌరవంగా జీవించేలా చేసారని,కానీ ప్రతిపక్ష నాయకులు కనీసం మేము చేస్తున్న సేవలను గుర్తించపోగా హేళనగా మాట్లాడుతున్నారని వారి తగిన విధంగా ఈ ఎన్నికలలో బుద్ధి చెబుతామని అలాగే జగన్ నీ, మిమ్మల్ని (శాసన సభ్యులు వారిని) అధిక మెజారిటీతో గెలుపొందించటంలో మా వంతుగా కృషి చేస్తామని తెలిపారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న జడ్పీటీసీ

విశాలాంధ్ర - కైకలూరు : జడ్పిటిసి కూరెళ్ల బేబీ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి సాదరంగా మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని నియోజకవర్గ అభివృద్ధి కామినేనికే సాధ్యం అని బేబీ అన్నారు.కామినేని మాట్లాడుతూ వైసీపీ కి గుడ్బై చెప్పి కైకలూరు జడ్పీటీసీ కూరేళ్ల బేబీ నా సమక్షంలో తెలుగుదేశం పార్టీ లోకి వచ్చేరని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, బలే ఏసు రాజు, జన సేన నాయకులు కొల్లి వర ప్రసాద్ (బాబీ), తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తది తరులు పాల్గొన్నారు.

చరిత్రలో వెలమలకు ఎంతో గుర్తింపు వుంది

మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు నియోజకవర్గం వెలమ ఆత్మీయ సమావేశం లో ముఖ్య అతిథులుగా కైకలూరు నియోజకవర్గం అసంబ్లీ అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్సీ పి.వి.వి.మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ వెలమలకు చరిత్రలో ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు.వైసీపీ ప్రభుత్వాన్ని నమ్ముకున్న ప్రజలు పూర్తిగా మోసపోయారని, పేద ప్రజలకు కనీసం గుక్కెడు మంచినీళ్లు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యపు జగన్ ప్రభుత్వం అని అన్నారు.వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని అన్నారు. ఏపీకి ఒక్క కంపెనీ కూడా రాలేదనిఅన్నారు. కులం,మతం,ప్రాంతం అనే భేదం లేకుండా మనమందరం కలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పని చేయాలని అన్నారు. .ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, నియోజకవర్గం లోని వెలమ సంఘ నాయకులు మరియు తెలుగుదేశం,బీజేపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ నుంచి జనసేనలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర - పెంటపాడు : గ్రామపంచాయతీలలో నిధులను దారి మళ్లించి గ్రామాల అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్ నిర్వీర్యం చేశారని తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఉమ్మడి పార్టీల అసెంబ్లీ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి వైయస్ఆర్సీపీ నుంచి పెంటపాడు మండలం ప్రతిపాడు గ్రామ వైసీపీ నాయకుడు మజ్జి అప్పారావు తన అనుచరులతో కలిసి జనసేన పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన నివాసం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో బొలిశెట్టి మాట్లాడుతూ త్రాగునీరు, రోడ్లు సైతం వేయలేని స్థితిలో ఈ ఐదేళ్ల పరిపాలన కొనసాగిందని దీనికి చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో తోట గోపి, పైబోయిన రఘు, పైబోయిన వెంకటరామయ్య, వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, జగత సోమశేఖర్, వీర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేటుకూరి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-కాళ్ళ: మూడో సారి తనను ఆశీర్వదించి గెలిపించాలని ఉండి మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు ప్రజలను కోరారు. మండ లంలోని ప్రాతళ్ల మెరక, పల్లెపాలెం, దొడ్డనపూడి గ్రామాల్లో ఉండి నియో జకవర్గ స్వతంత్ర అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు (కలవపూడి శివ) సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ప్రాతళ్ల మెరక గ్రామంలో వేగేశ్న బాలగణపతివర్మ ఆధ్వర్యంలో శివరామరాజును గజమాలతో సత్కరించారు. ప్రతి వీధికి ఆటోలో తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే తన అజెండాగా ముందుకు వస్తున్నానన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న పది సంవత్సరాల్లో ప్రజల మనసుల్లో నిరంతరం మమేకమై నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానన్నారు. ఈ ప్రచారంలో వేగేశ్న బాలగణపతివర్మ, అల్లూరి అచ్యుత రామరాజు, మంతెన సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

నెల రోజుల్లో వైసీపీ అంకం ముగుస్తుంది

విశాలాంధ్ర-భీమవరం: నెల రోజుల్లోనే వైసీపీ అంకం ముగిసిపోతుందని, ఐదేళ్ల దుష్ట పాలనకు చరమాంకమేనని మాజీ ఎమ్మెల్యే, జనసేన భీమవరం అసెంబ్లీ అభ్యర్థి పులపర్తి రామాంజ నేయులు అన్నారు. భీమవరం 27వ వార్డుకు చెందిన కోడి రాజు, బండి రమేష్ ఆధ్వర్యంలో నాలుగు వందల మంది జనసేన పార్టీలోకి నరసాపురం ఎంపి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్ సమక్షంలో పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పులపర్తి మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గం నుంచి వైసీపీని తరిమికొడదామని, జనసేన, టీడీపీ సమన్వయంతో వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని అన్నారు. నరసాపురం ఎంపీ కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ జగన్ కు మళ్ళీ ఓటు వేస్తే మీరు నిలుచున్న నేలను కూడా అమ్మేస్తాడని, కోడి కత్తిలాగానే రాయి నాటకంతో జగన్ అడ్డంగా దొరికేశారని అన్నారు. జిల్లా అధ్యక్షులు కోటికలపూడి చినబాబు మాట్లాడుతూ రోజురోజుకు కూటమికి జన ఆదరణ పెరుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

16 నుండి 19 వరకు శ్రీ సీతా రామ స్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : స్థానిక బుట్టాయగూడెం రోడ్డులో వేంచేసియున్న శ్రీ సీతారామ స్వామివారి బ్రహ్మోత్సవములు ఏప్రిల్ 16వ తేదీ మంగళ వారం ఉదయం నుండి 19 వ తేదీ శుక్రవారం వరకు జరుగుతాయని ఆలయ ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు. 16వ తేదీ శ్రీరామ నవమి నాడు ఉదయం 7 గంటల నుండి వివిధ పూజా కార్యక్రమాలు,శ్రీ సీతా రామ స్వామి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని భక్తులు పూజా కార్యక్రమాలు,కళ్యాణ కార్యక్రమంలోనూ పాల్గొనాలని కోరారు. 19 వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలనుండి అన్నసమారాధన, అనంతరం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు.భక్తులు ఈ కార్యక్ర మాలకు విచ్చేసి స్వామివారిని దర్శించి, కార్యక్రమములు తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈఓ ఆకుల కొండలరావు కోరారు.

టీడీపీ విజయంతోనే బలహీన వర్గాల జీవితాల్లో కొత్త వెలుగు

విశాలాంధ్ర- చాట్రాయి : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడం ద్వారానే బలహీన వర్గాల జీవితాల్లో కొత్త వెలుగులు నిండుతాయని తెలుగు రైతు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం చాట్రాయి మండలం చనుబండ గ్రామంలోని బలహీన వర్గాల నివాస ప్రాంతాల్లో మూడు నాలుగు పోలింగ్ బూత్‌ల పరిధిలో తెలుగు దేశం పార్టీ పథకాలపై ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలనా దక్షుడైన చంద్రబాబు నాయుడు ఎన్నడూలేని విధంగా సరికొత్త పదకాలను సృష్టించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే బీసీలకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ కన్వీనర్ పరసా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ

విశాలాంధ్ర-వీరవాసరం: శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి వార్ల ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ మహోత్స వం మండలంలోని వీరవల్లివారి పాలెం గ్రామంలో సోమవారం అత్యంత వేడుకగా నిర్వహించారు. బాల సుధీర్ -మోహిని దంపతులచే భూమి పూజ, గణపతి పూజ, నవగ్రహ మండపారాధన, కలసస్థాపన పూజా కార్యక్రమాలను వేడుకగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో జైశ్రీరామ్, జై జై శ్రీరామ్ నినాదాలతో శోభాయాత్ర కన్నుల పండుగలా చేపట్టారు. కార్యక్రమంలో నరసాపురం పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి గూడూరి ఉమాబాలా దంపతులు, పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు(గోపి) దంపతులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మేక శేషుబాబు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ తణుకు మున్సిపల్ చైర్మన్ దొమ్మేటి సుధాకర్, గ్రామ సర్పంచ్ శీలబోయిన పద్మకుమారి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైసీపీ నుండి టీడీపీలోకి పలువురి చేరిక

విశాలాంధ్ర-చాట్రాయి : చిత్తపూరు వైఎస్ఆర్ పార్టీ కుటుంబాలకు చెందిన వారు తెలుగుదేశం పార్టీ నూజివీడు నియోజక వర్గ అభ్యర్థి కొలుసు పార్థసారథి సమక్షంలో టిడిపిలో చేరారు. సోమ వారం చాట్రాయి మండ లం చిత్తపూరు గ్రామానికి చెందిన చిలకంటి కాశీలు, బత్తుల శివ సత్యనారాయణ, బత్తుల కిరణ్ కుమార్, ఆడిమెల్లి సురేష్, పొట్లపుల సుబ్బారావు, కొత్తపల్లి శోభనాచలం, ఆడిమెల్లి నరేష్‌నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,బిజెపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి చిత్తపూరు మాజీ సర్పంచ్ కొత్తపల్లి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి వనరులన్నింటిని యుద్ధప్రాతిపదికన నింపండి

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు : కాల్వలు కట్టే లోపు జిల్లాలోని మంచినీటి వనరులన్నింటిని యుద్ధ ప్రాతిపదికన నింపేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో వేసవిలో త్రాగునీటి సరఫరా, ఎన్నికల సంసిద్ధతపై అధికారులతో సోమవారం నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యంగా కైకలూరు ప్రాంతంలోని కేంప్ బెల్, పోల్ రాజు కెనాల్ కు సంబంధించి శివారు ప్రాంతాలకు త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు వేసవిలో త్రాగునీటి సరఫరాలో చిన్న సమస్య కూడా తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణా, గోదావరి, తదితర కాల్వల ద్వారా త్రాగునీటి అవసరాలకు గాను మంచినీటి వనరులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని, శివారు ప్రాంతాల చెరువుల వరకు నీరు వెళ్లేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పర్యవేక్షించాలన్నారు. త్రాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మెట్ట ప్రాంతంలోని మంచినీటి బోర్లు పూర్తి స్థాయిలో పనిచేసే లాగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా మంచినీటి బోర్లు మరమ్మత్తులకు గురైతే వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి అధికారుల దృష్టికి ఏ సమస్య వచ్చినా వాటి పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కెనాల్స్ నుండి అనధికార మోటార్ల ద్వారా నీటి తరలింపు కట్టడి చేసేందుకు మండల స్థాయి బృందాలు చర్యలు తీసుకొనేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. గోదావరి కెనాల్ కు సంబంధించి ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోని మంచినీటి చెరువులను నిర్దేశించిన సమయంలోగా నింపుకునేలా ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్, ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండింగ్ ఇంజినీర్లు సమన్వయం చేసుకోవాలన్నారు. అనంతరం ఎన్నికల అంశాలపై సమీక్షిస్తూ, ఎన్నికల నోటిఫికేషన్ రెండురోజుల్లో విడుదల కానున్న దృష్ట్యా నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. నియోజకవర్గాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాల భద్రతకు పర్యవేక్షించాలని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు.

మరోసారి అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర -పోడూరు: ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం ఇస్తే ఆచంట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు అన్నారు. మండలంలోని కవిటంలో వైస్సార్ సీపీ నాయకులతో కలిసి సోమవారం ఆయన ఎన్నికల ప్రచార పాదయాత్ర జరిపారు. ఇంటింటా ప్రచారం చేస్తూ ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు ఇద్దరికీ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వెయ్యమని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిచేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి వైస్సార్ సీపీకి అవకాశం ఇవ్వాలన్నారు. నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర- నూజివీడు టౌను: పట్టణంలోని 13వ వార్డుకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వైసీపీలో నుండి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొలుసు

పార్థసారథి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు టిడిపి నియోజకవర్గ కార్యాలయం సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. నూతనంగా పార్టీలో చేరిన పలువురును పార్థసారథి పసుపు కండువా తో పార్టీలోకి ఆహ్వానించారు. పార్థసారథి విజయానికి కృషి చేస్తామని నూతనంగా చేరిన కార్యకర్తలు హామీ ఇచ్చినట్లు టిడిపి నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరి అరుణ్ కుమార్, జి. సరిత, భువన్ శ్రీకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మనకోసం మన నాయకర్

విశాలాంధ్ర-నరసాపురం: నరసాపురం పట్టణం 3వ వార్డులో మనకోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ, బీజేపీ లు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సతీమణి సునీత, వారి కుమార్తె చిరంజీవి శ్రీయ, వారి కుటుంబ సభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతికి టీడీపీని గెలిపించాలి

విశాలాంధ్ర-చాట్రాయి : బలహీన వర్గాల అభ్యున్నతికి తెలుగు దేశం పార్టీని గెలిపించాలని తెలుగు రైతు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీని వాసరావు కోరారు. చాట్రాయి చనుబండ గ్రామంలోని 3 వ బూత్ పరిధిలో బూత్ కన్వీనర్ పరసా శ్రీనివాస రావు, జక్కంపూడి ప్రదీప్, అబ్బుతరావు, బన్నె వీరాస్వామి లు బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్లకు వివరించి సైకిల్ గుర్తు పై ఓటు వేసి నూజివీడు ఎమ్మెల్యే గా కొలుసు పార్ధ సారథి గారిని, ఏలూరు ఎంపీ గా శ్రీ పుట్టా మహేష్ యాదవ్ గారిని గెలిపించ వలసింది గా అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో మునగంటి శ్రీనివాసరావు, మోరంపూడి రమేష్, కొండా శోభన్ బాబు, మిద్దె చెన్నారావు, మహిళా సోదరీ మణులు పాల్గొన్నారు.

రామాలయంలో వేడుకలు

విశాలాంధ్ర-నరసాపురం: వసంత నవరాత్రుల సందర్భంగా స్థానిక పాత బజార్ భద్రాద్రి రామాలయంలో జరిగిన వేడుకలలో ఆది పరాశక్తినృత్యనికేతనం విద్యార్థినులు 15 మంది రామ కీర్తనలు కూచిపూడి నృత్యం ప్రదర్శనతో అందరిని అల రించారు.నా ట్యాచారిణి కుమారి వల వల అనంత లక్ష్మి దేవి ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శన ఆలయ నిర్వాహకులు వల వల విజయకుమార్, రామసాయి సేవకులు, షిరిడీ సాయి సేవకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది విద్యార్థినులకు జ్ఞాపికలతో సత్కరించారు.

జిల్లాలో రూ. 15.65 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు

జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి

విశాలాంధ్ర-ఏలూరు : ఏలూరు జిల్లాలో ప్రస్తుత రబీ పంటకు సంబంధించి ఇంతవరకు 873 మంది రైతుల వద్ద నుండి రూ.15.65 కోట్ల విలువైన 10,442.520 మెట్రిక్ టన్నుల ధాన్యమును ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసి, అనుసంధానం చేయబడిన రైస్ మిల్లులకు రాండమ్ సెలెక్షన్ ద్వారా తరలించినట్టు జిల్లా జాయింట్ కలక్టర్ లావణ్య వేణి తెలిపారు. ధాన్యం కొనుగోళ్ళు ప్రక్రియ ప్రారంభించబడి ఇప్పటి వరకు 2,751 మంది రైతులకు చెందిన 27,356 మెట్రిక్ టన్నుల ధాన్యమును విక్రయించుటకు నమోదు చేసుకున్నట్టు తెలిపారు.. కనీస మద్దతు ధరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయుటకు ఏలూరు జిల్లాలో 120 ఆర్ బి కె లలో ధాన్యం కొనుగోలు కేంద్రములు 66 కొనుగోలు సహాయక కేంద్రాల ద్వారా సిబ్బందితో, అవసరమగు అన్ని సౌకర్యములతో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు జిల్లా యంత్రాంగం వారు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ నిమిత్తం మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించినట్టు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమయంలో వచ్చు రైతుల ఫిర్యాదులను స్వీకరించుటకు, పరిష్కరించుటకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812-230448, 7702003584, 7569562076, 7569597910 ఏర్పాటు చేశామన్నారు .

హిమోఫిలియా వ్యాధిపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఏలూరు: స్థానిక సర్ సి ఆర్ రెడ్డి కళాశాలలో సోమవారం హిమోఫిలియా (మానవ రక్తమునకు సంబంధించిన వంశపరంపర్య వ్యాధి) పై హిమోఫిలియా సొసైటీ, విజయవాడ చాప్టర్ వారి సౌజన్యంతో కళాశాలలోని హెల్త్ సెంటర్, ఐ.క్యూ.ఏ.సి సంయుక్తంగా అవగాహనా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సర్ సి ఆర్ రెడ్డి విద్యాసంస్థల కార్యదర్శి, హిమోఫిలియా సొసైటీ విజయవాడ ఛాప్టర్ కార్యదర్శి డాక్టర్ యమ్.బి.ఎస్.వి. ప్రసాద్ అధ్యక్షత వహించారు. ప్రజలకు హిమోఫిలి యాపై అవగాహన కల్పించుటకు, అపోహలను నిర్మూలించుటకు, హిమోఫిలియా వ్యాధిగ్రస్తులు తీసుకోవల్సిన తగు జాగ్రత్తలను వివరించుటకు డాక్టర్ ఐ.ఎస్.చైతన్యకుమార్, ఎయిమ్స్, మంగళిగిరి, డాక్టర్ ఎం. వంశీ కృష్ణ, ట్రిడెంట్ సూపర్ స్పెషాలిటీ డెంటర్ హాస్పటల్, మంగళగిరి, డాక్టర్ ఎ. వీణ, రెయిన్బో హాస్పటల్, విజయవాడ వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాది తల్లి నుంచి, తండ్రినుంచి, లేదా ఇద్దరి నుంచి పిల్లలకు సంక్రమించడానికి గల సంభావ్యతను సోదాహరణంగా వివరించారు. ఈ వ్యాధితో ఉన్నవారు వారి వైవాహిక జీవితము, వివాహము చేసుకోవడానికి సన్నిద్ధతను, తదనంతరము వచ్చు పరిణామాలను వివరించారు. తల్లి గర్భంతో ఉన్నప్పుడు తల్లి, గర్భస్థ శిశువును ఆరోగ్యంగా ఉండటానికి తగు జాగ్రత్తలను సూచించారు. ఈ వ్యాధితో బాధపడు పిల్లలు, వారి తల్లిదండ్రులు మానసికంగా దృడసంకల్పంతో ఉండాలని, ప్రపంచ వ్యాప్తంగా మెడికల్ సైన్సో జరుగు పరిశోధనను ఈ వ్యాధిని తగ్గించుటలో, భవిష్యత్తులో సమూలంగా నిర్మూలించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. డాక్టర్ యమ్.బి.ఎస్.వి. ప్రసాద్ మాట్లాడుతూ హిమోఫిలియా సొసైటీ విజయవాడ ఛాప్టర్ కొన్ని వందలమంది వ్యాధిగ్రస్తులకు సేవచేస్తూ వారిని శారీరకంగా వ్యాధినుంచి రక్షించడమే కాకుండా మానసికంగా ధైర్యాన్ని నింపి వారి భవిష్యత్తుపై ఆశలను సజీవంగా నిలిపి వారిని వారివారి ఆశయాలపైపు నడుపుతున్నందుకు, ఈ సొసైటీ ద్వారా చేస్తున్న మానవ సేవను మాధవసేవగా భవిస్తూ, ఇంకా ఎంతోమందికి సేవ చేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ గురూజీ, మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు వారి మాటలతో, పాటలతో ఈ కార్యక్రమానికి హాజరైన సుమారు 500 మందికి ఒక స్ఫూర్తిని ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.ఎస్. విష్ణుమోహన్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎ.రామరాజు, ఐ.క్యూ.ఏ.సి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి. రాము, హెల్త్ సెంటర్ కో-ఆర్డినేటర్ పి. భాగ్యలత తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ దళిత సదస్సును జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: ఏలూరు పార్లమెంటు స్థాయి 7 శాసన సభ నియోజక వర్గాల పరిధిలో, టీడిపి దళితుల ఆత్మీయ సదస్సు ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్న తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌కు గొల్లమందల శ్రీనివాసరావు, యడ్లపల్లి ఏడుకొండలు అభినందనలు తెలియజేసారు. సోమవారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏలూరు జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, బొబ్బర రాజ్ పాల్ కుమార్ మాట్లాడుతూ, జయహెూ బీసీ, మాదిరిగా, దళితులకు ఒక డిక్లరేషన్ కావాలని, గత 5 సంవత్సరాలుగా దళిత లపై జరిగిన హత్యలు, అత్యాచారాలు, భవిష్యత్ లో,ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏం చేయనున్నదో ఒక కార్యాచరణ ఏర్పాటు కు మంచి వేదిక, 17 న ఏలూరులో జరిగే సదస్సు అని పేర్కొన్నారు. ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని, రాష్ట్ర తెలుగు మహిళా కార్య నిర్వాహక కార్యదర్శి పగడం శోభాగ్యవతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో, దండే పద్మా, గంట శ్రీనివాసరావు, గంట రామారావు, బోడ శ్రీనివాసరావు, తానిగడప నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం :మే నెలలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఏపీ సీపీయస్ ఈఏ రాష్ట్ర కార్యదర్శి ఆర్.నాగ దుర్గారావు సూచించారు. ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకుని అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఓటు హక్కును వినియోగించుకునే సందర్భంలో ఎటువంటి పొరపాట్లు చేయకుండా ఇచ్చిన ఫార్మాట్‌లన్నీ సరిగా నింపి ఓటు హక్కును జాగ్రత్తగా వినియోగించు కోవాలని కోరారు.

రాహుల్ గెలుపు దిశగా కాంగ్రెస్ ప్రచారం

విశాలాంధ్ర- తాళ్ళపూడి: మండలంలోని బల్లిపాడుగ్రామంలో ఈ దేశానికి రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారం ప్రారంభించారు. కొవ్వూరు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నఅభ్యర్థి అరిగెల అరుణ కుమారి మాట్లాడుతూ నవతార్నాల పథకంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ప్రతి నెల తమ ఖాతాలో రూ.8333లు జమచేస్తుందని అన్నారు. అనంతరము ప్రతి ఇంటి ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ పథకాల గురించి వివరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, అభ్యర్థి అరిగెల అరుణ కుమారి, పీసీసీ డెలిగేట్ గెడ్డం సాయిబాబా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొణిదల శ్రీనివాస్, తాళ్ళపూడి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయన సుబ్బారావు, . కొవ్వూరు టౌన్ ప్రెసిడెంట్ గంధం బాబ్జీ, చాగల్లు మండల ప్రెసిడెంట్ బోణిగే రాంబాబు, పి సి సి డెలిగేట్ గెడ్డం సాయిబాబా, రిటైర్డ్ ఎల్ ఐ సి మేనేజర్ మట్టా రవి కుమార్ , అరిగెల శ్రీనివాస్, నాగంజనేయులు, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి పార్టీల బూత్ లెవల్ వర్క్ షాప్

విశాలాంధ్ర - పెరవలి : పెరవలి దీపిక ఫంక్షన్ హాల్‌లో కూటమి పార్టీలకి సంబంధించి బూత్ కన్వీనర్ బూత్ వారియర్స్‌కి వర్క్‌షాప్ సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన, భారతీయ జనతా పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం జనసేన పార్టీల సమన్వయ కర్త ప్రసాద్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే ఎన్నికలలో కూటమి గనవిజయం సాధించే విదంగా ప్రతీ ఒక్కరు పనిచేయాలని సూచించారు.

చెత్తను తొలగించండి!

మండిపడుతున్న ప్రజా సంఘాలు!
జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి!

విశాలాంధ్ర - నల్లజర్ల : నల్లజర్ల మండలం సుభద్ర పాలెం గ్రామంలో కొన్నేళ్లుగా తమ కాలనీలో పేరుకు పోయిన చెత్తను తొలగించాలని జిల్లా ఉన్నతాధికారులను గ్రామ ప్రజలు, ప్రజాసంఘాలు కోరుతున్నారు. గ్రామ సర్పంచ్ బెల్ట్ షాప్ నిర్వహిస్తూ చికెన్ వ్యాపారం వ్యాపారం చేసుకుంటూ తమను పట్టించుకోవడంలేదని అక్కడ కాలనీవాసులు పలు విమర్శలు గుప్పిస్తున్నారు. గ్రామ సర్పంచే తమ పరిస్థితులు పట్టించుకోకపోవడంపై సర్పంచి పై ప్రజలు మండిపడుతున్నారు. చెత్త పేరుకు పోవడంతో తమ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అంటూ వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై గ్రామ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. మండల అధికారులకు ఫోన్లో ఫిర్యాదు చేసిన తమ కాలనీ వైపు తొంగి చూడటం లేదని ఆరోపిస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక తమ బ్రతుకులు మారతాయని ఆశపడిన ఆశ నిరాశే అయిందన్నారు. నాయకులు అధికారులు ఎన్నిసార్లు ఆ మార్గం గుండా తిరుగుతున్న పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తమ కాలనీ లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని వారు కోరుతున్నారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వరుపులను గెలిపించండి

విశాలాంధ్ర - అన్నవరం : ప్రత్తిపాడు వైసీపీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు విజయాన్ని కోరుతూ కుమార్తె జ్యోతుల రాజ్యలక్ష్మి ఎన్నికల ప్రచారాన్ని అన్నవరం ప్రారంభించారు. అన్నవరంలో పలు ప్రాంతాల్లో ప్రచారం చేశారు. పర్వత జానకి దేవి శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికలలో ఫ్యాను గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా వరుపుల సుబ్బారావు, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమార్ రాజా, దడాల సతీష్, కొండపల్లి అప్పారావు, వెంకన్నబాబు పాల్గొన్నారు.

ప్రజారోగ్య కార్యక్రమాలను విజయవంతం చేద్దాం!

విశాలాంధ్ర - నల్లజర్ల : ప్రజారోగ్యాన్ని కాపాడే బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులదేనని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సంధ్య అన్నారు. గ్రామాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవల తీరు పరిశీలించేందుకు సోమవారం డిప్యూటీ ఆమె నల్లజర్లకు విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్య మాట్లాడుతూ, గ్రామాల్లో ఏ ఒక్కరూ అనారోగ్యంతో బాధపడకూడదని, అటువంటి వారికి ఆరోగ్య అవగాహన కల్పిస్తూ వైద్యాన్ని అందించే బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, ఈ కార్యక్రమాన్ని నూటికి నూరుశాతం విజయవంతం చేయాలని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందిస్తూ అందరి మన్ననలు అందుకోవాలని హితవు పలికారు. గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య పరంగా అవసరమైన విషయాలను అవగాహన కల్పించాలన్నారు. ప్రజలతో మమేకమై ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకుని అందరికీ ఆరోగ్యాన్ని అందించేందుకు అవసరమైన కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ తెల్లం గంగాధరరావు, సి.హెచ్.ఓ పలివెల ప్రసాదరావు, ఫార్మసిస్ట్ రేవతి, ఆరోగ్య సహాయకులు కె.సుబ్బారావు, టి.వి.రాఘవేంద్రరావు, జి.వి.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముసుగు తీసిన వైసీపీ ఏజెంట్లు

విశాలాంధ్ర - అమలాపురం : వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ పార్టీ ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థ గడిచిన ఐదు సంవత్సరాలు కాలంలో అనేక అవకతవకలకు పాల్పడినట్లు రాష్ట్ర వ్యాప్తంగా టీవీ చానల్స్ పత్రికల ద్వారా వార్తలు వెలుపడ్డాయి. అనేకసార్లు ప్రజల యొక్క వేలిముద్రల ద్వారా ఆధార్ కార్డులు ఇతర పత్రాలు సేకరణల ద్వారా ప్రజల డేటాను తమ గుప్పెట్లో పెట్టుకుని వాటిని ఆ పార్టీ నాయకత్వానికి అందజేసి ప్రజల గుట్టు రట్టుచేశారనే విమర్శలు ఉన్నాయి. గతంలో అనేక సందర్భాల్లో ఆ పార్టీ వాలంటీర్లు తమ పార్టీకి చెందిన వారేనని అనేకసార్లు చెప్పడం జరిగింది. ఎన్నికల కమిషన్ వీరుని దూరం పెట్టింది. ఇటువంటి తప్పుడు విధానాలను అవలంబించడానికి వీలు లేకపోవడంతో ఇప్పుడు వీరు తమ బాధ్యతలకు రాజీనామా చేసి డైరెక్ట్‌గా వైసిపి పార్టీ గెలుపుకు కృషి చేయడానికి రంగంలోకి దిగారు. వీరి పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పిలుపునిస్తున్నారు. వాస్తవంగా ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పం ఉన్న వాలంటీర్లు ఎవరు రాజీనామాలు చేయడానికి ముందుకు రారని వీరు పేర్కొన్నారు. గ్రామ ఉప సర్పంచ్ పిబివిఎన్ స్వామి, త్సవటపల్లి మణి కుమార్, బసవా మురళి, కాయల బలరాంమూర్తి ఆరోపించారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెంలో భారతరత్న డా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని అంబేద్కర్ మరియు బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

మల్లేపల్లిలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని మల్లేపల్లి జాతీయ రహదారి ప్రక్కన కీర్తిశేషులు దొమ్మా వెంకటరాజు జ్ఞాపకార్థం వారి కుమారుడు గ్రామ ఉపసర్పంచ్ దొమ్మా శ్రీను ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండు వేసవిలో దాహార్తులకు ,బాటసారులకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు శ్రీను తెలియజేశారు. చలివేంద్రంలో చల్లటి మజ్జిగ, మంచినీళ్లు అందజేశారు. బాటసారులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

వైసీపీలోకి భారీగా చేరికలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వేములపాలెం, వంతాడ గ్రామాల్లో వైసీపీలోకి సుమారు 100 కుటుంబాలు టీడీపీ నుండి వైయస్సార్సిపి పార్టీలోకి సోమవారం ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు, మరియు కాకినాడ పార్లమెంట్ వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి చలమాల శెట్టి సునీల్ సోదరులు ముత్యాల సతీష్ సమక్షంలో వైఎస్ఆర్సిపిలోకి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసీపీ పార్టీలోకి చేరుతున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి వైఎస్ఆర్సిపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముందుగా వరుపుల సుబ్బారావుకి ముత్యాల సతీష్‌కి పూలు, హారతు స్వాగతం పలికారు. అనంతరం వారిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ క్రాంతి సుధాకర్, వైసిపి మండల కన్వీనర్ రామిశెట్టి నాని, దలే చిట్టిబాబు, జల్లి గంపల ప్రభాకర్ రావు, గుడాల రామకృష్ణ, వైసిపి జిల్లా యువ నాయకులు రాజేష్, సమ్మిట శ్రీను, సాయికిరణ్, రాజు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పై దాడి అమానుషం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డిపై రాయి దాడి అమానుషమని రాష్ట్ర వైకాపా నాయ కుడు రావు చిన్నా రావు అన్నారు. సోమవారం వాకతిప్ప రావు చిన్నారావు ఇంటి వద్ద వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద కొవ్వొత్తులతో శాంతియుతంగా నిరసన చేశారు. సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ, జగన్ ప్రచారంలో పాల్గొంటే జన ఆదరణ చూడలేక ప్రతిపక్ష నాయకులు దాడులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ప్రతిపక్ష నాయకులకి మళ్లీ వైసీపీ ప్రభుత్వం వస్తుందని వాళ్ల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రి చిన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, అశోక్, కాపుల బాబ్జి, కుక్కల వెంకటరమణ, వైస్ సర్పంచ్ రామకృష్ణ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హోం ఓటింగ్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో ఆత్రేయపురం మండలంలోని వికలాంగు, వయోవృద్ధులైన ఓటర్లకు, హెూమ్ ఓటింగ్ పై అవగాహన కల్పిస్తూ సమావేశం , ర్యాలీ నిర్వహించారు. ఆర్డిఓ జీవివి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కును నిష్పక్షపాతంగా నిర్భయంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వీఆర్ఓ కొత్తపేట, నోడల్ ఆఫీసర్, జిల్లా మెడికల్ ఆఫీసర్, మండల తహశీల్దార్ వెంకటరామయ్య,ఆర్ఐ భవాని తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా సాగుతున్న ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - గొల్లప్రోలు : పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో గొల్లప్రోలు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే వర్మ తనయుడు గిరీష్ వర్మ, స్థానిక జనసేన, టిడిపి, బిజెపి నాయకులతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పొత్తులో ధర్మంలో భాగంగా రానున్న ఎన్నికల్లో గొల్లప్రోలు పట్టణ ప్రజానీకం రెండు ఓట్లను గాజు గ్లాసు గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలుపించాలని కోరారు. అదే విధంగా గొల్లప్రోలు పట్టణంలో స్థానిక వైసీపీ శ్రేణులతో కలిసి 1, 2, 3 వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కమలం గుర్తుపై ఓటేయండి : అగ్నికుల క్షత్రియులు

విశాలాంధ్ర - కాకినాడ : యానం : పుదుచ్చేరి లోక్ సభ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయుచున్న ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగా ప్రస్తుత హోమ్ మినిస్టర్ నమశ్శివాయం పోటీ చేయుచున్న సందర్భంగా సోమవారం వారికి మద్దతుగా యానాం ఎన్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లాడి సామ్యూల్ అగ్నికుల క్షత్రియ సేవా సంఘం ప్రెసిడెంట్ శ్రీహరి కృష్ణ గ్రామ పెద్దలు యూత్ సభ్యులు ఓల్డ్ రాజీవ్ నగర్, గురు కృష్ణ పురం నందు ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి నమశ్శివాయంకు కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.

సిరిపురంలో 22 మంది వలంటీర్ల రాజీనామా

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన 22 మంది వాలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు వారి రాజీనామా పత్రాలను స్థానిక గ్రామ కార్యదర్శి వర్మకు అందజేశారు. వాలంటీర్ల రాజీనామా పత్రాలతో పాటు వైకాపా నాయకులతో కలిసి సచివాలయం ఎదుట చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం కొసమెరుపు.

మత్స్యకార గ్రామాల్లో రెసిడెన్షియల్ స్కూల్స్

జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు

విశాలాంధ్ర - కాకినాడ : పతీ పౌరుడికి ఉచిత విద్య, వైద్యం అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని, జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కూటమి ప్రభుత్వంలో మత్స్యకార గ్రామాలలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసేందుకు అనుకూలంగా మేము పని చేస్తామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె నాగబాబు స్పష్టం చేశారు. జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగం పిఠాపురం నియోజవర్గం యు కొత్తపల్లి మండలం నాయకులు సోమవారం నాగబాబుని ప్రత్యేకంగా కలిశారు. ఫార్మా కంపెనీ నుంచి వచ్చే వ్యర్థాల వలన సముద్రం నీరు కలుషితం అవుతోందని, ఓఎన్‌జిసి ఆయిల్ వెలికితీత కారణంగా మత్స్య సంపద తగ్గిపోతుందని నివారణ చర్యలు తీసుకోవాలని మత్స్యకార వికాస విభాగం నాయకులు నాగబాబుని కోరారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ..సముద్ర తీర ప్రాంతాల్లో మత్స్యకారుల కనీస అవసరాలు, భద్రతా చర్యలు ప్రభుత్వాలు తీసుకోవట్లేదు అని అన్నారు. క్రాప్ హాలిడే సమయంలో సముద్రపు వేటకు వెళ్లకూడదని మత్స్యకారులకు ఉన్న ఆలోచనలో సగం కూడా ప్రభుత్వానికి లేదని అన్నారు. జీఓ నెం 217 వచ్చినప్పుడు అది ఖండిస్తూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జీఓ కాపీలు చింపి నిరసన వ్యక్తం చేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్రాప్ హాలిడే సమయంలో మత్స్యకారులకు జీవన భృతి చెల్లించాలని అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మత్స్యకార వికాస విభాగం అధ్యక్షులు మల్లాడి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంక కొండబాబు, యు కొత్తపల్లి మండలం మహిళా కమిటీ అధ్యక్షురాలు అమల, యు కొత్తపల్లి మండలం అధ్యక్షుడు సోదే రవికిరణ్, ఉప్పాడ గ్రామ అధ్యక్షులు సూరాడ శ్రీను, కొనపపేట అధ్యక్షులు పల్లెటి దేవుడు, మూలపేట అధ్యక్షులు సింహాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు ఇజ్రాయిల్, నాగేశ్వరరావు, మైలపల్లి రాజు, నాలుగు గ్రామాల ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, జనసేన నాయకులు సాగర్, మహేందర్ రెడ్డి, శంకర్ గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నగరప్రగతికి నిఘంటువు 'జ్యోతుల సీతారామమూర్తి'

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమున్సిపల్ చైర్మన్స్ ఛాంబర్ కార్యదర్శి దివంగత జ్యోతుల సీతారామ మూర్తి సంస్మరణ సభను పౌర సంక్షేమ సంఘం నిర్వహించింది. మెయిన్ రోడ్ లోని టౌన్ హాల్ సమావేశమందిరంలో నగర ప్రముఖులు పాల్గొన్న సంస్మరణ సభకు సంఘ కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు పోడియం స్పీకర్‌గా వ్యవహరించారు. తొలుతగా జ్యోతుల చిత్రపటానికి పూలమాలలు వేసి స్మృత్యంజలి ఘటించారు. హిందూ ముస్లిం క్రైస్తవ బౌద్ధ జైన్ ఆరాధకులు సర్వమత ప్రార్థనలు చేసి జ్యోతుల ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటించారు. జ్యోతుల వ్యక్తిత్వం స్ఫటికం వంటిదని కీర్తించారు. సమాజంలోని సమస్త పౌరుల అభిమతాలను గౌరవించి రాజకీయాలకతీతంగా సేవా దృక్పథం ఆచరించిన జ్యోతుల సీతారామ మూర్తి కాకినాడ ప్రగతికి నిఘంటువు వంటి వారని పేర్కొన్నారు. కార్పోరేషన్ కార్యాలయ నూతన భవనానికి ఆయన పేరిట నామకరణం చేసి జ్యోతుల విగ్రహాన్ని నగరంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయాలని సభ తీర్మానం చేసింది. 20వ దశాబ్ద నగర స్థాయి త్రాగునీటి సౌకర్యాల కోసం అప్పటి పట్టణ స్థాయిలోనే చేపట్టిన పురపాలక అధ్యక్ష విజన్ అద్భుతమ న్నారు. యుటిఎఫ్ రామకృష్ణ సేవాసమితి మహర్షిసాంబమూర్తి సంస్థ సంత చెరువు రెడీమేడ్ మార్కెట్ రెడ్ క్రాస్ బ్రహ్మసమాజం ప్రభుత్వ హాస్టల్స్ కలెక్టరేట్ రోడ్‌లో అంబేద్కర్ విగ్రహం జగన్నాధపురం కోమలి మార్కెట్ లతో బాటుగా బ్లాక్ బోర్డు పథకంలో విస్తృతంగా పాఠశాలల భవన నిర్మాణం చేయిం చిన ఘనత జ్యోతుల కౌన్సిల్ కే దక్కిందన్నారు.

తెదేపా వైఎస్ఆర్ కాంగ్రెస్ బిజెపి జనసేన సిపిఐసిపిఎం న్యూ డెమోక్రసీ లిబరేషన్ రివల్యూషన్ టిఎన్ టీయుసి ఐఎన్ టియుసి సిఐటియు ఎన్‌జిఓ మున్సిపల్ ఉద్యోగ కార్మిక వాణిజ్య మహిళా యువజన స్వచ్ఛంద సంస్థల వివిధ మత కుల సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బీరక చంద్ర శేఖర్ మాజీ మేయర్లు పొలసపల్లి సరోజ సుంకర పావని సుంకర శివ ప్రసన్న కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు మండ బేబీరాణి జవహర్ ఆలీ వైడి రామారావు, జాన్ జోసఫ్, ఇజాజుద్దీన్, మున్సిపల్ రిటైర్డ్ అధికారులు పి మురళీ, సూరిబాబు, శ్యాం అల్లూరి, వివిఎల్ గాంధీ, సాలార్ భరత లక్ష్మి, వక్క లంక రామకృష్ణ, గట్టి సత్యనారాయణ, యెనిమిరెడ్డి మాల కొండయ్య, దు వ్వూరి సుబ్రహ్మణ్యం, ఆకుల వెంకటరమణ, నున్న దొరబాబు, తోకల ప్రసాద్, మోర్తా రాజశేఖర్, అయినాపురపు సూర్య నారాయణ, అయితా బత్తుల రామేశ్వ రరావు, ఎస్‌కె బాబులు, ఇనుకొండ పట్టాభి రామయ్య, ప్రభాకర వర్మ, మల సాని శ్రీనివాసరావు, చింతపల్లి అజయ్ కుమార్, ఏనుగు పల్లి కృష్ణ, దండుమహంతి లక్ష్మణరావు, పితాని నూకరాజు, తొట్టెం పూడి రాజా, గంగాసూరి బాబు పాల్గొన్నారు. మే 4న సివికెరావు జ్యోతుల సీతారామమూర్తి, కెఇ ప్రభాజోసఫ్, ముగ్గురి పేరిట స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా ముగ్గురు యువతీ యువకులకు వారి పేరిట స్మారక అవార్డులు ఇస్తామని ప్రతి నెల మొదటి ఆదివారం అభ్యుదయ అంశాలపై సదస్సులు నిర్వహిస్తా మని తెలిపారు. స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో రీడింగ్ రూం నిర్వహణ వుంటుందని పౌర సంక్షేమ సంఘం ప్రకటించింది. పెద్దింశెట్టి రామకృష్ణ వందన సమర్పణ చేశారు.

వెంకన్న హుండీ లెక్కింపు

26రోజులకు రూ.90,90,850ల ఆదాయం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల, ఏడువారాల వెంకన్నగా కొలిచే ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం హుండి ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. 26 రోజులకు ఆలయ ప్రధాన హుండీల నుంచి రూ.70,39,801/-లు, అన్న ప్రసాద హుండీల నుంచి రూ.20,51,049/- వెరసి మొత్తం రూ.90,90,850/- వచ్చిందని దేవస్థానం డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి బి కిషోర్ కుమార్ తెలిపారు. హుండీల్లో పలు దేశాల విదేశీ కరెన్సీ కూడా వచ్చిందని తెలిపారు. అలాగే 22 గ్రాముల బంగారం, 700 గ్రాముల వెండి, శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీ 260రోజులకు రూ.2,33,164లు వచ్చి నట్టు మరియు పలు దేశాల విదేశీ కరెన్సీ వచ్చినది తెలిపారు. హుండీ లెక్కింపుకు పర్యవేక్షణ అధికారులుగా డి నాగ మల్లేశ్వర రావు డిఇఓ, అసిస్టెంట్ కమీషనర్ కోనసీమ జిల్లా, అర్చకస్వాములు, గ్రామస్థులు, పత్రికా ప్రతినిధులు, పోలీసులు, కెనరా బ్యాంక్ రావులపాలెం, దేవస్థానము సిబ్బంది పాల్గొన్నారు.

కాలినడక మొక్కు తీర్చుకున్న నల్లమిల్లి సతీమణి

విశాలాంధ్ర - అనపర్తి : తొలి జాబితాలో అనపర్తి ఉమ్మడి అభ్యర్థిగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేరు ప్రకటించడం తదనంతరం తిరిగి బిజెపికి ఆ సీటు కేటాయించడంతో నియోజకవర్గంలో అనేక రాజకీయ ప్రకంపనలు చెలరేగాయి. ఒకపక్క బిజెపి తమ అభ్యర్థిగా మాజీ సైనికుడు ఎం శివరామకృష్ణరాజు పేరు ప్రకటించడంతో అలకబూనిన మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తిరుగుబాటు చేసే పరిస్థితి నెలకొనడంతో పాటు తిరిగి ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా రామకృష్ణారెడ్డి పేరు ప్రకటించడంతో టిడిపిలో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా సీటు తిరిగి తన భర్త రామకృష్ణారెడ్డికి కేటాయిస్తే కాలినడకన బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయానికి వస్తానని మహాలక్ష్మి మొక్కుకోవడం జరిగింది. ఆ కోరిక నెరవేరడంతో రామకృష్ణారెడ్డి సతీమణి మహాలక్ష్మి టిడిపి శ్రేణులతో సోమవారం తమ స్వగ్రామం రామవరం నుండి మహేంద్రవాడ, కొప్పవరం, తొస్సిపూడి సెంటర్, పందలపాక, ఊలపల్లి మీదుగా బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయానికి కాలినడకన చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అనేక గ్రామాల్లో మహిళలు మహాలక్ష్మికి ఘన స్వాగతం పలికారు.

మల్లేపల్లిలో ప్రథమ సప్తాహ మహోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మల్లేపల్లి పాతూరులో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానములో శ్రీ గౌరీ శంకర బాల భక్త భజన సమాజం వారి ఆధ్వ ర్యంలో ప్రథమ సప్తాహ మహెూత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం నుంచి ప్రారంభించిన ఈ కార్యక్రమం సోమవారంకు నాలుగవ రోజు. ఏడు రోజులు పాటు జరుగు ఈ కార్యక్రమానికి దేవస్థాన ప్రధాన అర్చకులు మరింగంటి వెంకట రామకృష్ణమాచార్యులు చేతుల మీదుగా ప్రతిరోజు తెల్లవారుజామున సుప్రభాత సేవ, నామ సంకీర్తనతో ఉదయం సహస్రనామ పూజాదికాలు, రాత్రి అష్టోత్తరపూజా, భోగనివేదన, నీరాజన మంత్రపుష్పాలు పంచ ఉపచారాలు శ్రీ స్వామివారికి జరుగును. గ్రామ పురోహితులు చింతా అరుణ కుమార్ శర్మ ఆధ్వర్యంలో గురువారం విశేష పూజాదికాలు, సుందరకాండ, హనుమాన్ చాలీసా పారాయణలు, వివిధ దేవతా హెూమములు, రామాయణం పై ఉపన్యాసం, పూర్ణహుతి జరపబడును. ఏడిద వెంకటరావు బృందంచే పవళింపు సేవ, ప్రభాత సేవ. అంగర గ్రామానికి చెందిన సువర్ణ హస్త సింహ తలాట సన్మానితులు బరిసెట్టి రామకృష్ణ, కోదండరామ భజన సమాజం. మృదంగం పి వీరభద్రం, హార్మోనియం దుంపలపూడి సత్తిబాబు. సువర్ణ హస్త ఘంటా కంకణ గొల్ల కోట ఏడుకొండలు వారి కుమారుడు నాని బృందం. డోలు పాలమూరు బాబ్జి, రామకుర్తి సత్యనారాయణ, కొప్పుల రామకృష్ణ, వీరపురెడ్డి వెంకటేశ్వరరావు, అక్కిరెడ్డి నాగేశ్వరరావు, పరిసర గ్రామ భజన సమాజములతో, సువర్ణ ఘంటాకంకణ సన్మానితులు పండూరి సత్యనారాయణ గురువు, మరియు గ్రామస్తులు, ఇతర గ్రామస్తుల సహాయ సహకారాలతో ఈ బృహత్ కార్యక్రమాలు జరుగును. అనంతరం ఆఖరి రోజు శనివారం భారీ అన్న సమారాధన జరుపబడినని శ్రీ గౌరీ శంకర బాల భక్త సమాజం వారు తెలియజేశారు.

ప్రజా శ్రేయస్సు కోసమే గణపతి హోమం

విశాలాంధ్ర - సీతానగరం: ప్రజా శ్రేయస్సు కోసమే మహా చండీ గణపతి హెూమం అని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నా సేన నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని సీతానగరం గ్రామంలో గల శివాలయాల ప్రాంగణంలో సోమవారం వేద పండితులతో రుద్రాభిషేకం మహా చండీ గణపతి హెూమాలను కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతుల ఘనంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దీనిలో భాగంగానే భక్తులకు అన్నదాన సమారాధన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని హెూమం చేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి అలాగే రాజానగరం నియోజకవర్గ%శీ%కి మంచి జరగాలని దృఢ సంకల్పంతో హెూమం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట పవన్ కుమార్, ప్రత్యూష దేవి, విజయ్ శంకర్, ప్రశాంత్, మట్టా వెంకటేశ్వరరావు, చుంద్రు సత్య ప్రసాద్, గద్దె సురేష్, సుభాష్, చలం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలి

విశాలాంధ్ర - కాకినాడ/పెద్దాపురం : పెద్దాపురం పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గదులు నూకరాజు ఆధ్వర్యంలో పెద్దాపురం లేబర్ కార్యాలయం వద్ద సోమవారం భవన నిర్మాణ కార్మికుడు కునిశెట్టి వీర నాగేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని నిరసన చేపట్టారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా ఏపీ బిల్డింగ్ , అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాది సందర్భంగా మాట్లాడుతూ పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో మార్చి 23వ తేదీన అల్లు అప్పారావు బిల్డింగ్ నిర్మాణంలో కునిశెట్టి వీర నాగేశ్వరరావు అనే భవన నిర్మాణ కార్మికుడు పిల్లర్స్ కాంక్రీట్ వేసి ఎలక్ట్రికల్ వైబ్రేటర్‌తో కోరుతుండగా షార్ట్ సర్క్యూట్ వల్ల కరెంట్ షాక్ గురై మృతి చెందిన విషయం తెలిసినదే. కనీసం మానవతాదృతంతో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం ఇప్పటి వరకు బిల్డింగ్ యజమాని అల్లు అప్పారావు వారి కుటుంబానికి చెల్లించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డింగ్ నిర్మాణాల్లో 90 23 లేబర్ ఆక్ట్ ప్రకారం పని ప్రదేశాల్లో మరణాలు జరిగిన గాయాలైన, యాక్టివర్తించేలా ఇన్సూరెన్స్ సౌకర్యం చేయించాలని, అలాంటివి బిల్డింగ్ నిర్మాణంలో చేయించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించాలని, బిల్డింగ్ ప్లాను, బిల్డింగ్ లేబర్ సెస్సు కట్టకుండా నిర్మాణం చేపడుతున్నారని, అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అల్లు అప్పారావు పై చర్యలు తీసుకుని మృతుని కుటుంబానికి న్యాయం చేసి ఆర్థిక సహాయం అందించాలని, ఆర్థిక సాయం అందించే వరకు యూనియన్ తరపున మా పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన అన్నారు. కట్టమూరు గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా ఉన్న నక్క వీర వెంకట సత్యనారాయణ మూర్తిను తక్షణమే సస్పెండ్ చేయాలని, ఈయన పంచాయతీ కార్యదర్శిగా ఉంటున్న సమయంలో కట్టమూరులో బిల్డింగ్ నిర్మాణాల్లో బిల్డింగ్ ప్లాన్ లేకుండా, బిల్డింగ్ సెస్సు కట్టకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే విధంగా తను విధులు నిర్వహించారని, దీనిపై విచారణ కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని, పంచాయతీ సెక్రెటరీ ఎక్కడ విధులు నిర్వహిస్తున్న తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం బాధిత కుటుంబం తరపున, యూనియన్ తరపున అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ బత్తుల మురళీకృష్ణ, తోట శ్రీను, ఎర్ర రామకృష్ణ, అల్లాడ అప్పారావు, ఎర్ర చక్రధర్ రావు, చింతల రెడ్డి వీరబాబు, కొండా దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.